నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# రంగారెడ్డి
మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES



*అధికారంలోకి వస్తే 'ధరణి'ని తీసేస్తామంటున్న కాంగ్రెస్*

*పట్టాదారుల భూములపై కౌలు హక్కులు కల్పించేందుకు కుయుక్తులు*

*కౌలుదారుల కాలమ్‌తో మళ్లీ కొట్లాటలు*

*రైతులను ఆందోళనకు గురిచేస్తున్న హస్తం పార్టీ ప్రకటనలు*

*'ధరణి'తో నిశ్చింతగా ఉన్న రైతాంగంలో అలజడి సృష్టించేందుకు ప్లాన్*

*'భూ మాత' పేరుతో మళ్లీ పాత రోజులు తెస్తామంటున్న కాంగ్రెస్*

*ఆగమవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్న జిల్లా రైతాంగం*

12



# రైతుల నెత్తిన.. భస్మాసుర హస్తం

తెలంగాణ సర్కార్ తీసుకొచ్చిన 'ధరణి'తో భూ యజమానులు సర్వ హక్కులు కలిగి ఉండి ఎలాంటి చిక్కులు లేకుండా హాయిగా తమ భూములను కౌలుకు ఇచ్చుకుంటున్నారు. కానీ, పట్టాదారు పాసుపుస్తకాల్లో కౌలుదారుల కాలమ్ పెడుతామని కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలపై జిల్లా రైతాంగం మండిపడుతున్నది. భూ యజమానులు, కౌలు రైతులకు కయ్యం పెట్టేలా ఆ పార్టీ నేతల మాటలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. రాష్ట్రం ఏర్పాటయ్యే వరకు భూ రికార్డులన్నీ ఆగమాగంగా ఉండేవని, పాస్‌బుక్, పహాణీ, షేత్వారీల్లో వేర్వేరు పేర్లు, పట్టాదారు ఒకరు.. అనుభవదారు మరొకరు వంటి తప్పుడు రికార్డులతో రైతులకు ప్రభుత్వ పథకాలేవీ వర్తించేవికావని వాపోతున్నారు. 'ధరణి' వచ్చాక ప్రతి రికార్డు పకడ్బందీగా ఉండడంతో భూ యజమానులు ఏ ప్రాంతంలో ఉన్నా దర్జాగా తమ భూములను కౌలుకు ఇస్తున్నారన్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భూమాత' పేరుతో కౌలుదారు చట్టాన్ని తీసుకొచ్చి అన్నదాతల జీవితాల్లో కల్లోల పరిస్థితులను రాజేసేందుకు కుయుక్తులు పన్నుతున్నదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టంతో భూ యజమానులు కౌలుకు ఇచ్చే భూములతో వివాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉన్నదని, దీంతో భూములను కౌలుకు ఇచ్చేందుకు ఎవరూ ముందుకురారని, ఫలితంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారని భయాందోళనకు గురవుతున్నారు. భూములపై భస్మాసుర 'హస్తం'తో మళ్లీ పాత రోజులను తెచ్చేందుకు యత్నిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూటకోమాటతో రైతుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

# కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చుడే..

**వ్యవసాయానికి** మూడు గంటల కరెంట్ సరిపోతదన్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గట్టి షాక్ ఇస్తామని జిల్లా అన్నదాతలు చెబుతున్నారు. రేవంత్‌రెడ్డి అవగాహనలేని ప్రకటనలిస్తూ అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తుండడంపై భగ్గుమంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు అరిగోస తప్పదని అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో పడిన కష్టాలు ఎప్పటికీ మరిచిపోలేమంటున్నారు. రాత్రనక, పగలనక కరెంట్ కోసం పడిగాపులు కాసేవాళ్లమని గుర్తుచేసుకుంటున్నారు. విద్యుదాఘాతాలు, పాములు, తేళ్ల కాటుకు బలైన ఘటనలు ఇప్పటికీ కండ్లముందే కదలాడుతున్నాయని, అలాంటి పాత రోజులను మళ్లీ తెచ్చుకొనే ప్రసక్తేలేదని కుండ బద్దలు కొట్టినట్లు చెబుతున్నారు. మూడు గంటల కరెంట్‌తో కనీసం ఒక మూల కూడా తడవని పరిస్థితి.. కాంగ్రెస్ నేతలకు తెలువదా అన్ని ప్రశ్నిస్తున్నారు. నిరంతరం కరెంటిచ్చి, పుష్కలంగా సాగునీరిచ్చి బీడుభూములను సైతం సాగులోకి తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. ప్రస్తుతం జిల్లాలో 3.50 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉందంటే సీఎం కేసీఆర్ సుపరిపాలననే కారణమన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామని రైతులు చెబుతున్నారు.

11

- 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటుతోనే బుద్ధి చెబుతామంటున్న రైతులు
- పొలాల వద్ద అర్ధరాత్రి పడిగాపులు కాసే రోజులను మళ్లీ తెచ్చుకోము..
- విద్యుదాఘాతాలు, పాములు, తేళ్లు కుట్టి చనిపోయిన ఘటనలను మరువలేం
- నిరంతర కరెంట్, సాగునీటితో బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్ఎస్‌కే మద్దతిస్తామని వెల్లడి

9

ముచ్చర్ల వరకు మెట్రో తీసుకువస్తా

సంక్షేమ పథకం అందని గడప లేదు

ప్రచారంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ మహేశ్వరం అభ్యర్థిని సబితారెడ్డి

# రంగారెడ్డి-పాలమూరుతో.. ప్రతి ఎకరానికీ సాగునీరు



తిమ్మాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

# ఓటు ఫ్రమ్ హోమ్

కేశంపేట, నవంబర్ 20: కదల్లేని వృద్ధులు, దివ్యాంగులకు ఎలక్షన్ కమిషన్ ఇంటి నుంచే ఓటు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నది. మండలంలోని 18 పోలింగ్ కేంద్రాల్లో 52 మందికి ఇంటి నుంచి ఓటు వేసే వీలు కల్పించగా.. 38 మంది వృద్ధులు, దివ్యాంగులు సోమవారం ఇంటి నుంచి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగతావారు మంగళవారం వేయనున్నట్లు అధికారులు తెలిపారు.


ఇంటి నుంచే ఓటు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులు